# ఎంపీ రవిచంద్ర నివాసంలో మున్నూరు కాపుల సమావేశం



4

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

ఆదివారం 04 మే 2025 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# తలసేమియాను తరిమేద్దాం..

- ఖమ్మం MP రఘురామిరెడ్డి
- ఖమ్మంలో తల సేమియా డే కు విశేష స్పందన
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి
- TSCS రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి, ఖమ్మం జిల్లా టీఎస్ సీ ఎస్ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్..
- తల సేమియా అంతానికి అందరం చేయి చేయి కలపాలని పిలుపునిచ్చిన అతిధులు..




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తలసేమియా అనే వ్యాధి చిన్నారుల పాలిట శాపంగా మార కూడదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసీమియా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతి థిగా విచ్చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ...





# ఆనాటి సంక్షేమ హాస్టల్ విద్యార్థి.. ఈనాటి సంక్షేమ హాస్టల్ అధికారి

- టిజిపిఎస్సీ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకు..
- పలక పట్టిన నాటి నుండి ఉద్యోగం సాధన వరకు ప్రభుత్వ బడిలోనే చదువు
- ఎంతో మందికి ఆదర్శంగా బచ్చోడు యువకుడు డాక్టర్. తిమ్మిడి నాగరాజు
- తాను చదివిన సంక్షేమ హాస్టల్ పాఠశాలల అభివృద్ధికి కృషి..

4



# చదువుల్లో మరింతగా రాణించాలి

- త్రివేణి విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి, కలెక్టర్

3







# ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

3

## బిజెపి పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా రాపాక రమేష్



కొత్తగూడెం, మే 3(కెరటం న్యూస్)

భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా రాపాక రమేష్ నియమితులయ్యారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా, పోలింగ్ బూత్ అధ్యక్షులు క్రియాశీలక సభ్యుల ఎన్నిక అనంతరం పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా రాపాక రమేష్ ను జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

- సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని
- నేడు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత



కొత్తగూడెం, మే 03(కెరటం న్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

# తలసేమియాను తరిమేద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

2024 డిసెంబర్ లో పార్లమెంటు సాక్షిగా తలసేమియా వ్యాధి గురించి చర్చ జరిపారని గుర్తు చేశారు. వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమగ్రమైన విధానాన్ని తీసుకురావాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో తలసీమియా సికిల్ సెల్ సొసైటీ 4500 మంది తలసేమియ బాధితులకు చేస్తున్న అమూల్యమైన సేవలు చాలా విలువైనవని అన్నారు. తలసేమియా బాధితులకు, తలసీమయా సికిల్ సెల్ సొసైటీ కి



వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సంస్థ ద్వారా 39, 974 మందికి స్క్రీనింగ్ పరీక్షలు

చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యలమంచిలి నాగమణి, డాక్టర్ ఖలీగ్, ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే జగదీష్ బాబు తదితరులు ప్రసంగించారు. తొలుత ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించగా... జిల్లా నుండి తరలివచ్చిన సుమారు 400 మంది తలసేమియా బాధితులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం తల సేమియా చిన్నారులు చేసిన డ్యాన్సులు అందరిని







ఎప్పుడు, ఎలాంటి అవసరం వచ్చినా తప్పకుండా అందుబాటులో ఉంటానని ఎంపీ హామీ ఇచ్చారు. తలసేమియా అనేది రాబోవు రోజుల్లో కనిపించకుండా పోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలసేమియా అంతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు. తన వంతుగా ఎల్లప్పుడూ తల సేమియా నివారణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తల సేమియా సికిల్ సెల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి మాట్లాడుతూ... తల సేమియా ముక్త్ భారత్ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లులకు గర్భశోకం మిగలకుండా ఉండాలంటే తల్లులు గర్భవతిగా ఉన్నప్పుడే ప్రత్యేక వైద్య పరీక్షల ద్వారా తలసేమియా నిర్వహించినట్లు రత్నావళి తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా 450 మంది పైగా తల సేమియా చిన్నారులకు తమ సంస్థ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎంతో విలువైన సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు.

తలసేమియా సికిల్ సేల్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి మాట్లాడుతూ... తల సేమియాను నివారించి పిల్లలకు బంగారు భవిష్యత్తు కలిగించాలంటే ఎక్కువమంది రక్తదానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు వారాలకు ఒకసారి తలసేమియా పేషెంట్ కు రక్తం అందించాల్సిన అవసరం ఉందని డాక్టర్ ప్రదీప్ కుమార్ గుర్తు

ఆకట్టుకున్నాయి. తలసేమియా ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్

వైస్ ప్రెసిడెంట్ రత్నావళి, టిఎస్ సీ ఎస్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కే జగదీష్ బాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ ఖలీగ్, టీఎస్ సీఎస్ సభ్యులు శివ రతన్ అగర్వాల్, కిరణ్, రక్త దాతలు మిరియాల జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపాలి

- ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

'మేడే' ఉత్సవాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆర్టీసి కార్మికుల సమ్మెపై స్పందించటాన్ని ఆర్టీసి ఎస్ డబ్ల్యుఎఫ్ స్వాగతిస్తున్నదని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆర్టీసి కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారికి వారు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం ఖమ్మం లోని సిహెచ్.వి. రామయ్య స్మారక భవనంలో వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసి కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేకసార్లు రవాణా శాఖ మంత్రికి, ఆర్టీసి యాజమాన్యానికి వినతిపత్రాలను, ఆర్టీసి



యూనియన్లు సమర్పించాయని, అనేక రూపాల లో ఆందోళనలు నిర్వహించాయని,గత 18 నెలలుగా ప్రభుత్వం నుండి కాని, ఆర్టీసి యాజమాన్యం నుండి కాని ఎలాంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 2013 బాండ్ల డబ్బులు విడుదల చేయటం, 2017 వేతన సవరణ జరపటాన్ని ఆర్టీసి కార్మికులు గుర్తుంచుకుంటారని వారు అన్నారు. వేతన సవరణ ద్వైపాక్షిక చర్చ ల ద్వారా జరపటం చట్టబద్ధమని, అయితే 2017 వేతన సవరణ ఏకపక్షంగా జరిగిందని, అరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి తీరని అన్యాయం చేసిందన్నారు. అందులో అలవెన్సులు వంటివి ఇంకా అనేకం పరిష్కరించవలసిన సమస్యలు ఉన్నాయని వారు అన్నారు. మరో రెండు వేతన సవరణలు,2017 ఏరియర్స్, పెరిగిన పనిభారం, ఉద్యోగ భద్రత, అధికారుల వేధింపులు లాంటి అనేక సమస్యలతో ఆర్టీసి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# చదువుల్లో మరింతగా రాణించాలి

- త్రివేణి విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి, కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**


2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంత్రికి వివరించారు. మే 3వ తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ను కలవడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రిజల్ట్స్ లో విజయం సాధించిన విధంగా జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560కి పైగా 20 మంది విద్యార్థులు 550కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు





సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్, జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధు





**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

తిరుమలాయపాలెం మండలం నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు కలిసి విస్తృత పర్యటన చేసిన జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించారు, వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇస్లావత్ తండా లో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ చావ వేణుగోపాల కృష్ణ గారు తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న మరియు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావన దినోత్సవం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఐఎన్ టీయూసీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా మరియు నగర ఐఎన్ టీయూసీ అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సంజీవరెడ్డి భవనం వరకు భారీ ర్యాలీ ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర జెండా ఊపి ప్రారంభించారు తదుపరి జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి






కార్మికులందరినీ ఈ పండుగని విజయవంతం గా నిర్వహించారు మే డే సందర్భంగా శ్రామిక్ మరియు శ్రమ శక్తి అవార్డు గ్రహీతలైనా ఖమ్మం జిల్లా నాయకులు పెద్దలు కొత్త సీతారాములు గారిని మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు రాములుని వలాలా ఉపేందర్ (327) యూనియన్ నుండి మరియు అంగన్వాడీ ఆశా వర్కర్ రాష్ట్ర నాయకురాళ్ళు అయిన విజయని కరుణని భవానిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు గా కొత్త సీతారాములు జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర చౌదరి పమ్మి వెంకటేశ్వరరావు మహిళా రాష్ట్ర ఐఎన్ టీయూసీ ఉపాధ్యక్షురాలు కొండా పద్మ పార్లమెంటరీ ఆటో యూనియన్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 26 విభాగాల నాయకులు కార్మికులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

## ఎంపీ వద్దిరాజు సీజేటీవీ ఆఫీస్ సందర్శన





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం సాయంత్రం హైదరాబాద్ లో సీజేటీవీ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు, సీజేటీవీ ఛైర్మన్ చందు జనార్ధన్ ఆహ్వానం మేరకు ఖైరతాబాద్ లోని ఈనాడు ప్రధాన కార్యాలయానికి సమీపాన ఉన్న టీవీ ఆఫీస్ సందర్శించారు. ఈ సందర్భంగా జనార్ధన్, ఆయన బృందం ఎంపీ రవిచంద్రతో పాటు కార్యాలయానికి విచ్చేసిన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, చెరుకూరి శేషగిరిరావులకు హృదయపూర్వక స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

## చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో ధారా కుటుంబం



**కొత్తగూడెం కెరటం న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు తిరుమలలో ఉండి స్వామి వారికి పూజా క్రతువులు చేశారు. ఈ కార్యక్రమంలో దారా రమేష్ సతీమణి దారా శుభాషిణి, చిన్న కుమారుడు దారా ధీరజ్ తో పాటు సన్నిహితులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దగాపడ్డ దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### లక్ష్మీదేవిపల్లి మండల తాహసిల్దార్ కు వినతి

**కొత్తగూడెం కెరటం న్యూస్**

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున నిరసన తెలుపుతూ లక్షీ ్మదేవిపల్లి మండల కార్యాలయం ముందు ఎస్సీలు ధర్నా చేపట్టారు. అనంతరం మండల తాహసిల్దార్ కె.ఆర్.కె.వి ప్రసాద్‌కు డిమాండ ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅ తిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతం పేరుతో అభివృద్ధిలో దగాపడ్డ దళితులను ప్రజాపాలన ప్రభుత్వం స్థానికంగా ఎస్టీల తోపాటు, ఎస్సీలను అభివృద్ధి సమానంగా చేయా లన్నారు. తొలగించిన స్థానిక ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం ఎస్సీ కులాలకు జడ్పిటిసి, ఎంపీటీసీ రాజకీయ రిజర్వేషన్ 2014 ఆధార ంగా 2025లో స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపిటిసి ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ రైతుల తరతరాల సాగుభూములకు, పోడు భూములకు భూ భారతి చట్టం ద్వారా కాంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలన్నరు. స్థానిక ఎస్సీ రిజర్వేషన్ ఉద్యోగ నియామకాలు అటెండర్, అంగన్వా డి టీచర్, ఆయా,సిపర్ తదితర ఉద్యోగాలు అమలు చేయాలని మండల తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంపీ రవిచంద్ర నివాసంలో మున్నూరు కాపుల సమావేశం




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఎన్నికలు జూన్ (వచ్చే నెల)లో జరుగుతాయి. ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం కాల పరిమితి ఈ నెల 5వతేదీ (మే)తో పూర్తవుతుండడంతో సంఘం ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశ మయ్యారు. సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూన్ మాసంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీబీఐ మాజీ డైరెక్టర్ జే.డీ. లక్ష్మీ నారాయణ, ఐఆర్ఏస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేస్తూ, వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ఎన్నికల నిర్వహణకు మున్నూరుకాపు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల శాఖల అధ్యక్షులు, సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సహకరించాల్సిం దిగా అపెక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు, వీరమల్ల ప్రకాష్, సీ.విఠల్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మంగళారపు లక్ష్మణ్,ఆకుల రజిత్, ఊసా రఘు, అనిల్ లవంగాల, డాక్టర్ పీఎల్ఏన్ పటేల్, చందు జనార్ధన్, మరికల్ పోత సుధీర్ కుమార్, ఆవుల రామారావు, బేతి శ్రీధర్, తూము మనోజ్ తదితరులు హాజర య్యారు. అపెక్స్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను సంఘం ప్రముఖులు రౌతు కనకయ్య, గాలి అనిల్ కుమార్, తూడి ప్రవీణ్,చల్లా హరిశంకర్ బలపర్చారు. సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు"," వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్థిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.

# ఆనాటి సంక్షేమ హాస్టల్ విద్యార్థి..ఈనాటి సంక్షేమ హాస్టల్ అధికారి

- **టిజిపిఎస్సీ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకు..**
- **పలక పట్టిన నాటి నుండి ఉద్యోగం సాధన వరకు ప్రభుత్వ బడిలోనే చదువు**
- **ఎంతో మందికి ఆదర్శంగా బచ్చోడు యువకుడు డాక్టర్. తిమ్మిడి నాగరాజు**
- **తాను చదివిన సంక్షేమ హాస్టల్ పాఠశాలల అభివృద్ధికి కృషి..**

**శామ్, మే03(కెరటం ప్రతినిధి)**



ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలలో ఖమ్మం జిల్లా తిరుమల యపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన డాక్టర్త తిమ్మిడి నాగరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను అంతా పూర్తి చేసుకుని ఏప్రిల్ 30న (భద్రాద్రి జోన్ 4,( నోడల్ ఆఫీసర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గారు మరియు ఎస్సీ డి డి హనుమకొండ గారి చేతుల మీదుగా నియామక పత్రం అందుకొని ఈనెల రెండవ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోని ఖమ్మం జిల్లా ఎస్సీ డీడీ సత్యనారాయణకి జాయినింగ్ రిపోర్ట్ ను సమర్పించారు.

**నాగరాజు నేపథ్యంమిది**

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైన డాక్టర్ తిమ్మిడి నాగరాజు నేపథ్యాన్ని పరిశీలిస్తే వారు మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారు. మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు ఉంటూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుబ్లేడులో. ఆరు ఏడు తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లొ ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో, ఎనిమిది తొమ్మిది పది తరగతులు సాంఘిక సంక్షేమ హాస్టల్ లొ ఉంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోకినపల్లి(2006) నందు ప్రాథమిక విద్యా అభ్యాసం పూర్తి చేసుకుని, ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో ఇంటర్,(2006-08) అలాగే ఎస్.ఆర్ అండ్ బి. జీ. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు డిగ్రీ (2009-12) పూర్తి చేసి తదనంతరం ఉన్నత చదువుల రీత్యా పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమమైన ర్యాంకు సాధించి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పేజీ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2012-14), బి ఎడ్,(2015-16) పూర్తి చేసి అదే కళాశాలలో పి హెచ్ డి, పూర్తి చేసి 2023లో డాక్టరేట్ పట్టా పొందారు. అనంతరం జూన్ 2023 సంవత్సరం నుంచి సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ లోని కాజీపేటలో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుంచి ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీ లో పి హెచ్ డి పట్టా పొందే వరకు విద్యాభ్యాసం అంత కూడా ప్రభుత్వ హాస్టల్స్ లోనే ఉంటూ ఉన్నతమైన చదువులు అభ్యసించినందుకు, ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. మూడు నుండి పదవ తరగతి వరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే ఉంటూ చదువుకొని అదే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కి అధికారిగా ఎంపిక అవడం నిజంగా చాలా గర్వంగా ఉందని వారు ఉద్ఘాటించారు. ఒక మారుమూల బచ్చోడు గ్రామంలోని పేద దళిత(బైండ్ల) కుటుంబంలో జన్మించి తల్లిదం డ్రులైన తిమ్మిడి వెంకన్న సుభద్రల సహకారం తో, బాబాయి తిమ్మిడి హనుమంతరావు, ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి వచ్చానని అన్నారు, కళాశాలలో చదువుకునే రోజుల్లో తాను అనుభవించే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినట్టు పేర్కొన్నారు, అందుకని జిల్లాలోని మారుమూల ప్రాంతమైన సత్తుపల్లి తాలూకా, వేంసూరు లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఎంపిక చేసుకున్నానని తద్వారా గ్రామీణ ప్రాంతాల పేద దళిత విద్యార్థులకు ప్రభుత్వం కలిపించే విద్యా అవకాశాలను వివరిస్తూ వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవడానికి తన వంతుగా కృషి చేస్తాననీ తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే నిలయాలుగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయని దానికి తానే ఒక ప్రశ్యక్ష నిదర్శనమని వారు పేర్కొన్నారు ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలను హాస్టల్స్ ను విడిచిపెట్టి ప్రభుత్వ హస్టల్స్ లో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు దానికి తల్లిదండ్రులు ప్రైవేట్ మాయ లొ నష్టపోవద్దు అని కోరారు.

# పిడియాట్రిక్ వైద్యంలో ఆరోగ్య శ్రీ సేవలు



## ప్రయివేటు వైద్య రంగంలో తొలిసారిగా..

- జననీ పిల్లల హాస్పిటల్‌కు ప్రభుత్వం అనుమతులు
- నాలుగు విభాగాల్లో ఉచిత సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న తెల్ల రేషన్ కార్డు దారులు

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

చిన్నారులకు ఎదురయ్యే అత్యవసర వైద్యం కోసం ఇక నుండి హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదు. ఎందుకంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలో మొట్టమొదటి సారిగా పీడియాట్రిక్ వైద్య సేవలు అందించేందకు గాను ఖమ్మంలోని జననీ పిల్లల వైద్యశాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని సదరు హాస్పిటల్ అధినేత డా.వి.దేవేందర్ కెరటం మీడియాకు వెల్లడించారు. నిరుపేదలకు, మధ్యతరగతి వారి కుటుంబాలకు చెందిన చిన్నారులకు నాలుగు రకాలైన అత్యవసర విభాగాల్లో ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందించేందకు తాము అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు డా.దేవేందర్ వెల్లడించారు. పేద, మధ్య తరగతి వారు తమ పిల్లల వైద్యం కోసం ఇక నుండి రాజధాని నగరాకిని పరుగులు పెట్టాల్సిన పనిలేదన్నారు. అందులో భాగంగా న్యూనో నటాలజీ, జనరల్ పీడియాట్రిక్, పీడియాట్రిక్ సర్జరీ, తలసేమియా బాధిత చిన్నారులకు ఇక నుండి ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.దేవేందర్ కోరారు.



**19 ఏండ్లుగా వైద్య సేవలు...**

ఖమ్మంలోని ఎన్ఎస్‌టీ రోడ్‌లోని డా.పెంట్యాల అసాధారణ్ హాస్పిటల్‌కు వెళ్లే దారిలో ఉన్న జననీ పిల్లల హాస్పిటల్‌ను సరిగ్గా19 ఏండ్ల కిందట ప్రారంభించినట్టు డా.దేవేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు గాను తమ హాస్పిటల్‌కు అనుమతులు ఇచ్చినందున ఇక నుండి చిన్నారులకు వైద్యం అందించేందుకు వివిధ విభాగాలను చెందిన వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని డా.దేవేందర్ కెరటం న్యూస్‌కు తెలిపారు. ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలకు చెందిన ప్రజలు జననీ హాస్పిటల్‌లో తమ చిన్నారుల వైద్యం కోసం సంప్రదించాలని డా.దేవేందర్ కోరారు. దాదాపు 19 ఏండ్లుగా ప్రజలకు నమ్మకమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించి చిన్నారులకు వైద్యం అందిస్తున్నామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు దారులు తమ పిల్లలను వివిధ రకాలైన వైద్య సేవలకు ఇక నుండి హైదరాబాద్, వరంగల్ జిల్లా కేంద్రాలకు తీసుకుని పరుగులు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే 19 ఏండ్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ తాజాగా ఆరోగ్య శ్రీ సేవలు అనుమతులు రావడం చాలా ఆనందంగా ఉందని డా.దేవేందర్ కెరటం న్యూస్‌కు తెలిపారు.

